ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

సోమవారం | 30-12- 2024 | సంపుటి: 15 , సంచిక: 271, నిజామాబాద్ పేజీలు : 12, వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## కన్హా శాంతివనం..

# అద్భుత ప్రపంచం

### నందిగామ మండల చేగూరు గ్రామ పరిధిలో గల కన్హా శాంతివనాన్ని

## సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### పర్యావరణానికి మీ సేవలు అమోఘం - నిర్వాహకుడు కమలేశ్‌తో రేవంత్



(నందిగామ డిసెంబర్ 29 ప్రజాకలం ప్రతినిధి)

దేశంలో ప్రఖ్యాతి గాంచిన 'అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)' యూనివర్సిటీని రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వర్సిటీ ఏర్పాటుకు 200 ఎకరాల భూమి అవసరమవుతుందన్నారు. భూమి దొరికితే ఎయిమ్స్ వర్సిటీని రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతివనాన్ని సందర్శించారు. శాంతివనం నిర్వాహకుడు కమలేశ్ పటేల్‌తో సుమారు రెండు గంటల పాటు సమావేశమయ్యారు.

తరువాయి 2వ పేజీలో...

### ఘోర విమాన ప్రమాదం

# 179 మంది దుర్మరణం

### దక్షిణ కొరియాలో ఘోరం.. బతికింది ఇద్దరే

### ల్యాండింగ్ గేర్ విఫలమవడంతోనే ప్రమాదం!

### పక్షి ఢీకొట్టడంతోనే విఫలమైందన్న అనుమానాలు

సియోల్, డిసెంబరు 29: దక్షిణ కొరియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రాజధాని సియోల్‌కు 290 కిలోమీటర్ల దూరంలోని మువాన్ నగరంలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి బయల్దేరిన జెజు ఎయిర్‌కు చెందిన 7సి2216 నంబర్ బోయింగ్ 737-800 విమానం మువాన్ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతూ అదుపుతప్పింది. ఈ విమానం 15 ఏళ్ల నాటిదని అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల సమయంలో రన్‌వే పైనుంచి అతివేగంగా దూసుకెళ్లి, రక్షణ గోడను ఢీకొని మంటల్లో చిక్కుకొని పేలిపోయింది. విమానంలో 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో 179 మంది మంటల్లో చిక్కుకొని, మరణించినట్లు వెల్లడించారు. ఇద్దరు సిబ్బందిని కాపాడారు. ప్రమాదానికి గల కారణాలపై వివిధ కోణాల్లో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విమానం ఇంజన్‌ను పక్షి



ఢీకొనడం, ల్యాండింగ్ గేర్‌లో సమస్య ఈ ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పేర్కొన్నారు. కాగా, ఈ విమానం అప్పటికే ల్యాండింగ్‌కు యత్నించి విఫలమైందని అధికారులు చెబుతున్నారు. నేలపైకి దిగిన తర్వాత, రన్‌వేపై వేగాన్ని నియంత్రించుకోవడంలో విఫలమైనట్లు చెప్పారు. విమానం నేలపైకి దిగే సమయంలో ల్యాండింగ్ గేర్, టైర్లు పనిచేయడం లేదని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు అధికారులు వెల్లడించారు.

తరువాయి 2వ పేజీలో...

# ఇబ్బందులున్నా వెనక్కి తగ్గం

### - రైతు భరోసా అందజేస్తాం: భట్టి



హైదరాబాద్, డిసెంబరు 29: ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా.. ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉందని రైతు భరోసాపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ఈ విషయంలో ఇచ్చిన మాట మేరకు ముందుకెళ్తామని స్పష్టం చేశారు. తాము వచ్చాక తొలి ఏడాదిలోనే యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా 1.57 కోట్ల ఎకరాలకు రూ.7,625 కోట్లను జమ చేసినట్లు భట్టి గుర్తు చేశారు. బడ్జెట్లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72,659 కోట్లు కేటాయించామని.. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఈ అంకెలు తెలియజేస్తాయని పేర్కొన్నారు. రెండు లక్షల వరకు రుణ మాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా, రైతుల సంక్షేమానికి కృషి చ్టేసందుకు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతు వేదికలను పూర్తిగా వినియోగంలోకి తెచ్చేందుకు, ఆధునికీకరించేందుకు ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. 110 రైతు వేదికల్లో రూ.4 కోట్లకు పైగా వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రకృతి విపత్తుల బారి నుంచి రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని భట్టి అన్నారు. పంటల బీమా ప్రీమియం మొత్తా న్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. తద్వారా పంటకే కాదు రైతు కుటుంబానికీ భరోసాగా నిలుస్తున్నట్లు వివరించారు.

# బీసీలపై కవితది మొసలి కన్నీరు

### - అధికారంలో పదేళ్లు ఉన్నా కేసీఆర్ బీసీలకు అన్యాయం చేశారు

### - ఈ-ఫార్ములా కేసుతో కేంద్రానికి ఏం సంబంధం?: ఎంపీ రఘునందన్



సంగారెడ్డి అర్బన్, డిసెంబరు 29 : బీసీలపై కల్వకుంట కవిత మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు హితవు పలికారు. సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన ఆదివారం సంఘీభావం తెలిపారు. బీసీలకు అన్యాయం జరుగుతుందని, బీసీ కులగణన చేయాలని కవిత డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ బీసీలకు అన్యాయం చేశారని, బీఆర్ఎస్ నేతలు బీసీల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. కేంద్రం, బీజేపీ భయపెట్టాలని చూస్తున్నట్లు కవిత చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే గౌరవంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. గతంలోనూ మోదీ, ఈడీ, బోడీలని కవిత అన్నారని గుర్తు చేశారు. తిహాడ్ జైలుకు పోయి వచ్చినా కవిత మారలేదన్నారు. ఈ-ఫార్ములా రేసు కేసుతో కేంద్రానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం కట్టుబడి ఉంటానని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని స్పష్టం చేశారు.

### గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఆర్ఆర్ఆర్‌లో

# ఆరేళ్ల జాప్యం

### - మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్, డిసెంబరు 29: బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు తన మామ కేసీఆర్, బామ్మర్ది కేటీఆర్‌పై కోపం ఉందని, అందుకే ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) లీజు టెండర్లపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలని అసెంబ్లీలో డిమాండ్ చేశారని రాష్ట్ర ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు కోరిక మేరకే సిట్‌ను వేశామన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని 'రెడ్డి హాస్టల్' పూర్వ విద్యార్థుల సమావేశంలో కోమటిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు రూ.7,300 కోట్లకు ఓఆర్ఆర్‌ను అమ్ముకుందన్నారు. ఓఆర్ఆర్ నిర్మాణం కోసం అప్పట్లోనే రూ.6,500 కోట్లను వెచ్చిస్తే.. ఆ ప్రాజెక్టును కేసీఆర్ రూ.7,300 కోట్లకు అమ్ముకోవడం దారుణమని విమర్శించారు. ఫార్ములా-ఈ రేసు కేసులో ఒకరో, ఇద్దరో జైలుకు వెళ్లడం ఖాయమని.. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం రీజినల్ రింగు రోడ్డు ఉత్తరభాగం పనుల నిర్వహణకు టెండర్లను ఆహ్వానించిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. మార్చిలో పనులు ప్రారంభిస్తామని, పెండింగ్ పనులను ఆలోపు పూర్తిచేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనే కేంద్రం ఆర్ఆర్ఆర్‌ను మంజూరు చేసినా.. నాటి పాలకుల నిర్లక్ష్యంతో ఆరేళ్లపాటు జాప్యం చోటు చేసుకుందన్నారు. ఈ నేపథ్యంలో తాను, సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు కేంద్రంతో చర్చించామని, ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీని మరోసారి కలిశామన్నారు. 20 రోజుల్లో టెండర్లు పిలుస్తామని గడ్కరీ చెప్పారని, అన్నట్టుగానే టెండర్లను ఆహ్వానించారని కోమటిరెడ్డి తెలిపారు.

### డ్రగ్స్ క్రయవిక్రయాలకు

# భయపడాల్సిందే!

### మత్తుమందు దొరకని రాష్ట్రంగా తెలంగాణ :డీజీపీ జితేందర్




హైదరాబాద్, డిసెంబరు 29 : "తెలంగాణలో డ్రగ్స్ అమ్మాలన్నా.. కొనాలన్నా భయపడేలా.. పట్టుబడితే శిక్ష తప్పదనేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రహితంగా.. మత్తుమందు దొరకని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం" అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది మొత్తం 1,942 డ్రగ్స్ కేసుల్లో 4,682 మందిని అరెస్టు చేశామని, రూ.142.95 కోట్ల విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. ఈ కేసుల్లో నిందితులకు చెందిన రూ.55.8 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కట్టడికి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వారికి రూ.180 కోట్ల మేర తిరిగి ఇప్పించాం. ఈ ఏడాది సైబర్ నేరాలకు సంబంధించి 25,184 ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది(17,571 ఫిర్యాదులు)తో పోలిస్తే.. సైబర్ నేరాల్లో 25.18శాతం పెరుగుదల ఉంది. సైబర్ నేరాల్లో రికవరికీ సంబంధించి దేశంలోనే తెలంగాణ టాప్‌లో ఉంది" అని వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద ఈ ఏడాది నేరాల్లో 9.87శాతం పెరుగుదల ఉందన్నారు. "గత ఏడాది మొత్తం 2,13,121 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 2,34,158గా ఉంది. వీటిల్లో 1,55,639 కేసులను నవంబరు నెలాఖరులోగా పరిష్కరించాం. ప్రాసిక్యూషన్, పోలీసు శాఖ కలిసి పనిచేయడం వల్ల చాలా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడం సాధ్యమైంది.



### మన్మోహన్ అంత్యక్రియలపై

## రాజకీయం సరికాదు

### - కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, డిసెంబరు 29: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలపై కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం సిగ్గుచేటని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. దీన్‌దయాల్ కోచింగ్ సెంటర్‌లో ఉచితంగా చదువుకుని ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థులను కేంద్రమంత్రి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్న పది సంవత్సరాలు సూపర్ పవర్‌గా సోనియాగాంధీ కొనసాగుతూ ఆయనను రబ్బర్ స్టాంపుగా మార్చారని ఆరోపించారు. మన్మోహన్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలను నిర్వహించి, ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. మాజీ ప్రధానిగా పీవీ నర్సింహారావు అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన కాంగ్రెసకు మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను ఆహ్వానించిన కేంద్ర ప్రభుత్వానికి సంజయ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది రాష్ట్ర ప్రజలకు కేంద్రం ఇచ్చిన సంక్రాంతి కానుక అన్నారు.

# కన్హా శాంతివనం.. అద్భుత ప్రపంచం

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఎయిమ్స్ వర్సిటీ ఏర్పాటుపై చర్చ జరిగింది. అయితే వర్సిటీ ఏర్పాటుకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కమలేశ్ సీఎంతో చెప్పినట్లు తెలిసింది. కన్హా శాంతివనం తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కన్హా శాంతివనం అద్భుత ప్రపంచమని.. ఇక్కడ పెద్దఎత్తున మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం అభినందనీయమని సీఎం కొనియాడారు. శాంతివనం గురించి విన్నానని, ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తుంటే ఎంతో ఆహ్లాదకరంగా ఉందని చెప్పారు. యోగా, ధ్యానం, పర్యావరణ సంరక్షణ గురించి ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న శాస్త్రవేత్తలను ప్రోత్సహించడంతో పాటు కాలుష్య నివారణకు చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయని కమలేశ్‌ను ప్రశంసించారు. అలాగే శాంతివనంలో సాఫ్ట్ స్కిల్స్, కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి విద్యార్థుల నైపుణ్యాలను చూసిన సీఎం.. వారిని అభినందించారు. శాంతివనంలోని రెయిన్ ఫారెస్ట్, టిష్యూ కల్చర్ ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం కమలేశ్ పటేల్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి రేవంత్‌రెడ్డి మొక్కను నాటారు.

సుమారు 1400 ఎకరాల్లో విస్తరించి ఉన్న కన్హా శాంతివనాన్ని సీఎం రేవంత్ బ్యాటరీ కారులో కూర్చొని కలియతిరిగారు. ఆయన వెంట షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారు.

శాంతివనంలో ఉన్న వివిధ దేశాల మొక్కలు, వాటి అవసరాల గురించి కమలేశ్ పటేల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇంతటి ప్రశాంత వాతావరణాన్ని కల్పించడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేస్తూ తీరిక ఉంటే మళ్లీ వచ్చేందుకు ప్రయత్నం చేస్తానని చెప్పారు.

కాగా, సీఎం కోసం షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సుమారు 3 గంటల పాటు ఆయన రాక కోసం ఎదురు చూశారు. శాంతివనం నుంచి తిరిగి వెళ్లేటప్పుడు సీఎం రేవంత్ పార్టీ కార్యకర్తలకు అభివాదం చేశారు.

**శాంతివనం ప్రతినిధులతో మంత్రి పొన్నం భేటీ**

సీఎం రేవంత్ కంటే ముందుగా కన్హా శాంతివనాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి శాంతివనం ప్రతినిధులతో సమావేశమయ్యారు. వారు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రాన్ని తెలంగాణలో నిర్మించడం ఇక్కడి ప్రజల అదృష్టమని చెప్పారు.

**రైజింగ్ తెలంగాణ కల సాకారం**

హైదరాబాద్, డిసెంబరు 29 : తెలంగాణలో ఏర్పడిన ప్రజాప్రభుత్వ సంకల్పంతో రైజింగ్ తెలంగాణ కల సాకారమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల సాధనలో రాష్ట్రం గర్వించదగ్గ వృద్ధిని సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన మొదటి నెల నుంచే దావోస్, అమెరికా, దక్షిణ కొరియాల్లో పర్యటించి, పెట్టుబడుల సాధన కోసం చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. 2023 ఏప్రిల్-సెప్టెంబరుతో పోలిస్తే.. 2024 ఏప్రిల్-సెప్టెంబరులో అద్భుత లక్ష్యాలను సాధించామని, రూ.12,864 కోట్ల ఎఫ్‌డీఐల సాధనతో 33 శాతం వృద్ధిని నమోదు చేశామని వివరించారు. ఈ పురోగతిలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

## ఘోర విమాన ప్రమాదం
# 179 మంది దుర్మరణం

మొదటి పేజీ తరువాయి...ఏదైనా పక్షిని ఢీకొనడం వల్లే అవి పనిచేయకపోయి ఉండొచ్చన్న అనుమానాలున్నాయి. వీటిని బలపర్చేలా విమానం ల్యాండింగ్ సమయంలో ఓ ఇంజన్ నుంచి నిప్పులు వచ్చిన దృశ్యాలను స్థానిక టీవీ చానల్ ప్రసారం చేసింది. ప్రమాద వీడియోలో కూడా విమానం రన్‌వేపై అదుపుతప్పి దూసుకెళుతూ గోడను ఢీకొనే సమయానికి ల్యాండింగ్ గేర్ వెనక్కే ఉన్నట్లు భావిస్తున్నారు. విమానాన్ని పక్షి ఢీకొన్నట్లు ఎయిర్‌పోర్ట్ కంట్రోల్ టవర్ నుంచి సందేశం వెళ్లినట్లు ప్రాథమిక సమాచారం ఉందని రవాణా శాఖ అధికారులు తెలిపారు.

**జెజు ఎయిర్ క్షమాపణలు**

ఈ ప్రమాదం పట్ల థాయ్‌లాండ్‌కు చెందిన జెజు ఎయిర్ సంస్థ క్షమాపణలు తెలిపింది. బాధిత కుటుంబాలకు సాయం చేస్తామని పేర్కొంది. దక్షిణ కొరియాలో 1997లో జరిగిన విమాన ప్రమాదంలో 228 మంది మృతి చెందారు. ఆ తర్వాత ఇదే అతిపెద్ద ప్రమాదం కావడం గమనార్హం. కాగా, ఈ విమాన ప్రమాదంపై దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్ స్పందించారు. తక్షణమే అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**నా చివరి మాటలు చెప్పనా?**

మువాన్‌లో విమాన ప్రమాదం జరగడానికి కొన్ని క్షణాల ముందు ఓ ప్రయాణికుడు తన బంధువుకు పంపిన మెసేజ్ వైరల్‌గా మారింది. విమానం రెక్కలో పక్షి ఇరుక్కుందని మెసేజ్‌లో తెలిపారు. తర్వాత 'నా చివరి మాటలు చెప్పనా?' అని ఉన్నట్లు ఓ వార్తా సంస్థ తెలిపింది.

## డ్రగ్స్ క్రయవిక్రయాలకు
# భయపడాల్సిందే!

వీటిల్లో మూడు మరణ శిక్షలు, 215 జీవిత ఖైదు శిక్షలున్నాయి. శిక్షలు పడ్డ వారిలో 35 మంది రౌడీషీటర్లున్నారు" అని వివరించారు.

**మహిళలపై నేరాలు**

మహిళలపై నేరాలు స్వల్పంగా పెరిగాయని డీజీపీ చెప్పారు. గత ఏడాది 19,013 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది వాటి సంఖ్య 19,922కు పెరిగిందన్నారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసుల్లో 1% మేర తగ్గుదల నమోదైందని వివరించారు. "రాష్ట్రంలో పనిచేస్తున్న 27 భరోసా కేంద్రాలు గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారం కేసుల్లో బాధితులకు అండగా ఉంటున్నాయి. ఈ ఏడాది షీటీమ్స్‌కు 10,862 ఫిర్యాదులు రాగా.. వాటిపై 830 కేసులు నమోదు చేశాం. మిగతా వాటిల్లో 3,329 పెటీ కేసులు. ఇతర కేసులను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాం. భరోసా కేంద్రాలకు 2,964 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 1,974 పోక్సో కేసులు కాగా.. 574 అత్యాచారాలు, 436 ఇతర వేధింపులకు సంబంధించిన కేసులున్నాయి" అని వెల్లడించారు. రేప్, పోక్సో కేసులకు సంబంధించి బాధితులకు ప్రభుత్వం రూ.5.42కోట్ల మేర నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.

**రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని జితేందర్ తెలిపారు. "గత ఏడాది 23,491 రోడ్డు ప్రమాద కేసులు నమోదవ్వగా.. ఈ వాటి సంఖ్య 20,702కు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు కూడా 1.4% మేర తగ్గాయి. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 6,640మంది మరణించగా, ఈ ఏడాది 6,541మంది మరణాలు నమోదయ్యాయి. అత్యంత ఘోరమైన ప్రమాదాలు 2,336 నుంచి 1,018కి తగ్గాయి" అని వివరించారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్‌స్పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, ఇంజనీరింగ్ నిపుణుల తో చర్చించి, తగు చర్యలు తీసుకోవడం ప్రమాదాల్లో తగ్గుదల సాధ్యమైందన్నారు. డీజీపీ వెల్లడించిన మరిన్ని ముఖ్యాంశాలు..

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటర్‌పోల్ సాయం తీసుకుంటున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. విదేశాల్లో తలదాచుకుంటున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్‌లను రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందని, కోర్టు పరిధిలోని అంశం కావడంతో దీనిపై మాట్లాడలేనని స్పష్టంచేశారు.

బౌన్సర్లపై వచ్చిన ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని, తేడా వస్తే వదిలేది లేదన్నారు. మొట్ట మొదటి డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.

కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎస్‌బీ), తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో(టీ-న్యాబ్)ను మరింత పటిష్ఠం చేస్తున్నాం. ప్రొవిజన్ మరియు లాజిస్టిక్ విభాగం ద్వారా పాత వాహనాలు, తుక్కు సామగ్రి అమ్మకం ద్వారా రూ.9.49 కోట్లను ప్రభుత్వానికి డిపాజిట్ చేశామన్నారు. రాష్ట్రంలో 53,651 సీసీ కెమెరాలు పోలీసు ఠాణాల్లో ఉన్నాయని.. 11,64,645 సీసీ కెమెరాలు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా అనుసంధానమై ఉన్నాయని చెప్పారు. సగం ఠాణాల్లో సీసీ కెమెరాలు లేవని 'ఆంధ్రజ్యోతి' అడిగి ప్రశ్నకు బదులిస్తూ.. దశల వారీగా అన్ని పోలీసస్టేషన్లలో వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. పని ఒత్తిడి, వివిధ కారణాలతో పోలీసు సిబ్బంది ఆత్మహత్యలు నమోదయ్యాయని, వీటిని నివారించేందుకు ప్రతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎప్పటికప్పుడు పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్లు జరుపుతున్నామని.. ఈ ఏడాది 13 వేల మంది కొత్త కానిస్టేబుళ్లు నియమితులయ్యారని డీజీపీ వివరించారు. వీరిలో 30% మహిళలేనని తెలిపారు. డయల్ 100, 112 సమర్థంగా పనిచేస్తున్నాయని, ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో పోలీసులు సంఘటనాస్థలికి వెళుతున్నారని వివరించారు.

**పిల్లల రక్షణకు హ్యాండ్ బుక్**

డిజిటల్ యుగంలో చిన్నారులు సైతం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లను వాడుతున్నారు. ఇంటర్నెట్‌ను సర్ఫ్ చేయగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భద్రతకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎస్‌బీ) రూపొందించిన హ్యాండ్ బుక్‌ను డీజీపీ విడుదల చేశారు. స్మార్ట్ ఫోన్లను పిల్లలు ఎంత సేపు వాడవచ్చు? ఏయే యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి? పేరెంటల్ కంట్రోల్ ఎలా? తదితర అంశాలపై సైబర్ సెక్యూరిటీ నిపుణులు అందజేసిన సూచనలను హ్యాండ్ బుక్‌లో పొందుపరిచినట్లు డీజీపీ వివరించారు.

**చలానాలు మా లక్ష్యం కాదు**

ట్రాఫిక్ చలాన్ల ద్వారా రూ. 100 కోట్లు లేదా రూ.200 కోట్లను ప్రభుత్వానికి ఇవ్వడం తమ లక్ష్యం కాదని డీజీపీ స్పష్టం చేశారు. రహదారి భద్రత, ప్రయాణికుల ప్రాణాలను కాపాడడం తమ విధి అని వివరించారు. 2014కు ముందు 4% మంది వాహనదారులే హెల్మెట్ ధరించేవారని, ఇప్పుడు వారి శాతం 80కి పెరిగిందన్నారు.

## ఏజెన్సీ కల్లు గీత కార్మికుల సమస్య ల పైన
# ముఖ్యమంత్రి స్పందించాలి

- ఏజెన్సీ లో రద్దు చేసిన సొసైటీ లను తక్షణమే పునరుద్ధరణ చేయాలి
- నిర్లక్ష్యం చేస్తే మొకు ముస్తాదులతో ఉద్యమిస్తాం
- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్

ములుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 ప్రజాకలం:-

ములుగు :(సర్వాపూర్ ): ఏజెన్సీ లో గత 24 సంవత్సరాలనుండి రద్దు చేసిన గీత సొసైటీ లను తక్షణమే పునరుద్ధరణ చేసి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి పక్షం లో ఉన్నప్పుడు ఇప్పుడు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినిండు అసెంబ్లీ లో గత ప్రభుత్వాన్ని ఏజెన్సీ లో కల్లు గీత కార్మికుల పరిస్థితులువారికీ న్యాయంగా దక్కాల్సిన రాజ్యాంగం లోనిఆర్టికల్ 342 ప్రకారం జీవో నంబర్ 5 2014 మరియు జీవో నంబర్ 2 2015 ప్రకారం ఏజెన్సీ సర్టిఫికెట్ స్ తక్షణమే జారీ చేయాలనీ మాట్లాడటం జరిగిందని రవి గౌడ్ అన్నారు.. ఇప్పుడు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఉన్నారు కాబట్టి మాట తప్పకుండ ఏజెన్సీ లో కల్లు గీత సొసైటీ లను వెంటనే పునరుద్ధరణ చేసి గుర్తింపు కార్డులు జారిచేయాలనీ డిమాండ్ చేశారు. ఏజెన్సీ లో గీత కార్మికులు కేవలం ఓట్లకే పరిమితమా వారి సంక్షేమం అవసరం లేదా అని అన్నారు.. వారికీ కూడ కాటమయ్య రక్షణ కిట్స్ ఇవ్వాలని.. ప్రమాదం జరిగితే ఎక్స్ గ్రేషియాలు 50 సంవత్సరాలకే వృత్తి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.. పాలనా ప్రారంభం అయి సంవత్సరం అయినా కూడ కల్లు గీత కార్మికుల సమస్య లు అలాగే ఏజెన్సీ లో కల్లు గీత కార్మికుల గురించి మాట్లాడక పోవడం సమంజసం కాదని రవిగౌడ్ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి



గతం లో నిండు అసెంబ్లీ లో మాట ప్రకారం సొసైటీ లను పునరుద్ధరణ చేసి గీత కార్మికుల కు %ర్% సర్టిఫికెట్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని జిల్లాల ఏజెన్సీ గీత కార్మికుల తో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రవిగౌడ్ అన్నారు.

# కేయు బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటి ఎన్నిక..

**రాజ్యాధికారం లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలి - 2018 ఎన్నికల్లో బీసీనే సీఎం చేద్దాం**

**వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**




హనుమకొండ డిసెంబర్ 29 ప్రజాకలం ప్రతినిధి

కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ నందు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజ్ అధ్యక్షతన కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగభాగానికి పైన ఉన్న బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు వివక్ష చూపిస్తున్నాయని అన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కూడా బీసీల లెక్కలు తేల్చాలని అనేక మంది బీసీ నాయకులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్రంలో ఉన్న ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. జనాభా లెక్కలు లేని కారణంగా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు దక్కక అన్యాయానికి గురవుతున్నారు అని అన్నారు. బీసీల జనాభా 60% ఉన్నప్పటికీ విద్యా, ఉద్యోగ రంగాల్లో 27% రిజర్వేషన్ మాత్రమే అమలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా కేవలం 22 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని వాపోయారు. రాష్ట్రంలో ఇప్పుడు చేస్తున్న బీసీల కులగణన తర్వాత వెంటనే ఏలాంటి అభ్యంతరాలు లేకుండా స్థానిక సంస్థలో 42% రిజర్వేషన్ ఇచ్చి బీసీలకు న్యాయం చేయాలని అన్నారు. 60 శాతం ఉన్న బీసీలు సంఘటితమైతే మన న్యాయమైన డిమాండ్లు సాధించుకోవచ్చని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కూడా మన రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కాకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. అన్ని పార్టీలు అగ్రవర్ణాల చేతిలోనే ఉన్నాయని అందుకే రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కాలేకపోతున్నాడని వాపోయారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా బీసీల పార్టీ స్థాపించి, 2028 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో రాష్ట్రానికి బీసీనే ముఖ్యమంత్రి చేసే విధంగా గ్రామస్థాయి నుండి బీసీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

తదనంతరం బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రకటించారు. కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జ్ గా అరేగంటి నాగరాజు, అధ్యక్షులుగా సుమన్ రాజ్ ,ప్రధాన కార్యదర్శిగా జి.భీమన్న ,కోశాధికారిగా రవితేజ, ఉపాధ్యక్షులుగా రతన్, కే గణేష్ , అజయ్ సింగ్ , సహాయ కార్యదర్శిగా కే సాంబరాజు, రాఘవేందర్ , ఆర్గనైజ్ సెక్రటరీగా ఎస్ గణేష్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా హర్షవర్ధన్ ను ఎన్నుకున్నారు. బీసీ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులుగా కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘము హన్మకొండ జిల్లా అధ్యక్షులు మడిశెట్టి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు కురిమిళ్ల శ్రీనివాస్, రీసర్చ్ స్కాలర్స్ శృంగారపు విష్ణు, పాషా , అభిరామ్, రాజ్ కుమార్, శ్రీ సాయి తదితరులు పాల్గొన్నారు

# కేసు పెట్టిన తనకు న్యాయం జరగడంలేదని పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన

డిసెంబర్ 29, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి) మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన సూరినేని విజయ్ తనకు న్యాయం చేయడం లేదని పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. తన భూమిని అమ్మాలని గతంలో తన భూమి పక్కన ఉన్న కల్లెడకు చెందిన భూస్వామి భూమి అమ్మమంటే అమ్మనందుకు రాజకీయ పలుకుబడితో అధికారులు అండదండతో తనపై దాడులు చేయించారని గతంలో అనేకసార్లు నాపై దాడి చేశారని, సంబంధం లేని వాళ్ళు నా భూమి లోకి వచ్చి కనీలను పోల్లను తీసివేస్తూ గెట్టు రాళ్ళను హద్దులను చెరిపేస్తున్నారని పొలం కౌలు చేసే వారిని కౌలు చేయనీయకుండా బెదిరిస్తున్నారని ఎవరైనా కౌలు చేస్తే చేయనియడం లేదని వారిపైన చట్టరీత్యా చర్య తీసుకోమని పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టిన పట్టించుకోకుండా రేపు మాపు అంటూ పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పిస్తున్నారని నాపై దాడి చేసినా కానీ కేసులు పెట్టలేదని 100 డైల్ కాల్ చేస్తే నాపై దాడి చేసిన సమయంలో వచ్చి పోలీసులు స్టేషన్కు తీసుకువచ్చారని నాపై దాడి చేసిన వారిపై మాత్రం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయలేదని న్యాయం జరిగేంత వరకు పోలీస్ స్టేషన్



ముందు న్యాయపోరాటానికి సిద్ధమని అన్నారు.

**గతంలోని కేసు నమోదు అయ్యింది-ఎస్సై ప్రవీణ్**

విజయ్ మరియు చినపాక బాబు అనే వ్యక్తికి పంటపోలం బాట పంచాయతీ ఉందని గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశారు దానిపై కేసు నమోదు చేసి విచారణ చేశారు. విజయ్ కోర్టులో సివిల్ సూటు వేశారు కేసు కోర్టులో నడుస్తుంది. మళ్లీ బాట పంచాయతీకి కౌలుకు ఇచ్చిన వారిని బాటను దున్నకండి అని చెప్పినందుకు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు. మళ్లీ ఆదివారం పిటిషన్ ఇచ్చారు దర్యాప్తు చేస్తాము.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



వలిగొండ డిసెంబర్ 29 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో ఇటీవల మృతిచెందిన సుక్క నర్సమ్మ,బొట్ల బుచ్చమ్మ కుటుంబాలకు ఇందుర్ విద్యాసంస్థల ఛైర్మెన్ రేపాక ప్రదీప్ రెడ్డి,సౌజన్యంతో ఒక్కొక్క కుటుంబానికి ఐదు వేల రూపాయల చొప్పున ఇరు కుటుంబాలకు మొత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని త్రిబుల్ ఆర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఆర్థిక సాయన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జువ్వగాని సుమన్, సుక్క యాదయ్య,నరసింహ, హైమద్,గాడిపల్లి కృష్ణ, బోనాల రవీందర్,మహేందర్, కందుల భాస్కర్,కందుల యాదయ్య,సుక్క రాములు, కదిరేణి అంజయ్య, తాటికాయల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు స్నేహ సంబంధాలను పెంచుతాయి



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 28(ప్రజా కలం) క్రీడలో స్నేహ సంబంధాలను పెంచుతాయని మైనారిటీ నాయకుడు ఎండి రైసుద్దీన్ తెలిపారు. మైనారిటీ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో ముస్లిం పుర జట్టు ఫైనల్లో నెగ్గి విజేతగా నిలిచినట్లు మైనారిటీ నాయకుడు ఎండి రైసుద్దీన్ తెలిపారు. టోర్నీలో పట్టణానికి చెందిన 12 జట్లు తలపడగా ఫైనల్లో గాజులపేట్ జట్టుపై ముస్లిం పుర జట్టు విజేతగా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. మహమ్మద్ అఖిల్, కాజా అజీమ్ ,మమ్మద్ ఇర్ఫాన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహమ్మద్ అక్తర్ జానీ, అబ్దుల్ హఫీజ్, మహమ్మద్ భారీ, అజాహార్ ఆలం ఖాన్, మహ్మద్ షారుఖ్, మహమ్మద్ అజీమ్, గఫూర్ చాంద్, కలీం, నదీమ్, ఆరిఫ్ లు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## ముగిసిన మల్లికార్జునస్వామి జాతర



గొల్లపెల్లి డిసెంబర్ 29 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర చివరి సట్టి ఆదివారం కావడంతో ఆలయనికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రతీఏటా ఏడువారాలపాటు నిర్వహించే జాతరను అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి ప్రతి సంవత్సరం జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు భక్తులు పండించిన ధాన్యం తో బియ్యం బెల్లంతో వండిన బోనాలను నెత్తిన ఎత్తుకొని ఒగ్గు పూజారుల ఢమరుకనాధాల నడుమ భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తమ ఇష్ట దైవానికి బోనాలు సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ పూజారులు కొండూరి రాజేందర్ శర్మ కొండూరి రఘునందన్ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. గర్భగుడి లోని స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచి ఆలయంలో భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. కొందరు భక్తులు తమ నిలువెత్తు బంగారం( బెల్లం) తులాభారం వేయించి మొక్కలు చెల్లించుకున్నారు భక్తులు తమ కులదైవానికి ఒగ్గు పూజారులు మధ్య పట్నాలు వేసి మల్లన్నస్వామి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు మళ్ళీ వస్తాం స్వామి సల్లంగ దివించు అని భక్తులు వేడుకున్నారు

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

రుద్రంగి, డిసెంబర్ 29, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ జిల్లా రుద్రంగి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గ పరిధిలో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్ల, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి రూ. 1 కోటీ 89 లక్షల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిధుల మంజూరి కి కృషి చేయడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### శాంతినికేతన్ హైస్కూల్ 1997-98 బ్యాచ్

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



హనుమకొండ డిసెంబర్ 29 ప్రజా కలం ప్రతినిధి 1997-98 బ్యాచ్ శాంతినికేతన్ హైస్కూల్ వరంగల్ పూర్వ విద్యార్థులు తమ పునఃకలయిక వేడుకను జరుపుకోవడ%శీ% సంతోషకరంగా ఉందని ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్లు వి.సంపత్ కుమారాచార్య,జగన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం చిరకాల జ్ఞాపకాలను, బంధాలను కలుపుతాయని హన్మకొండలోని సుబేదారిలోని పాలమూరు గ్రిల్ రెస్టారెంట్లో జరిగిన ఈ కలయికలో బ్యాచ్కు చెందిన 15 మంది ఉపాధ్యాయులు,80 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సమావేశం ప్రారంభమై వారి జ్ఞాపకాలు మా హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయన్నారు.పాఠశాల వారసత్వానికి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన అధ్యాపకులకు స్నేహం మరియు గౌరవం యొక్క బంధాలను పునరుద్ధరించింది పాఠశాల రోజులు, విజయాలు గ్రాడ్యుయేషన్ నుండి ప్రయాణం యొక్క కథలు గాలిని వెచ్చదనం స్నేహంతో నింపాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎస్సీ హెల్త్ క్యాంప్ లో తాపీ మేస్త్రిలకు రక్త పరీక్షలు

ఎల్లారెడ్డి డిసెంబర్ 29 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని బిందర్లో ఆదివారం భవన నిర్మాణ రంగాల కార్మిక శాఖ ఆధ్వర్యంలో సి ఎస్ సి వారు



తాపీ మేస్త్రీలకు, కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బి.ఎన్.ఆర్.కె. ఎస్ సంఘ నాయకులు మాట్లాడుతూ కార్మిక నాయకులు పాల్గొని తెలంగాణ ప్రభుత్వం, కార్మిక శాఖ అందిస్తున్న సేవలను కార్మికులు అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి కార్మికుడు లేబర్ కార్డు చేయించు కోవాలని, వారికి ఏదైనా సమస్య ఉంటే యూనియన్ నాయకుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తమ అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి హెల్త్ క్యాంప్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ సాయన్న, ఎల్లారెడ్డి మండల కార్మిక నాయకులు జిల్లా కోశాధికారి ధ్యానబోయిన శ్యామ్ మేస్త్రి, బెల్దర్ తూకారాం, సంగమేశ్వర్ మేస్త్రి, గణేష్ మేస్త్రి, అబ్దుల్ రజాక్, జిల్లా ప్రచార కార్యదర్శి పాల్గొన్నారు.

# దానల్లోకెళ్ళ అవయవదానం గొప్పది

**- నేత్ర, దేహాదాతకు నివాళ్ళు- తండ్రి స్ఫూర్తితో కూతురు సైతం దేహదానంకు అంగీకారం - కుటుంబానికి సదాశయ, లయన్స్ క్లబ్ అభినందన పత్రం**



గోదావరిఖని, డిసెంబర్ 29: (ప్రజా కలం ప్రతినిధి)

అన్ని దానాళ్ళోకెళ్ళ అవయవదానం గొప్పదని పలువురు ప్రతినిధులు పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని 8వ కాలనీకి చెందిన దాసారపు మోహన్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించడంతోపాటు మృతదేహాన్ని సైతం సిమ్స్ మెడికల్ కాలేజీకి కుటుంబ సభ్యులు దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం సదాశయ ఫౌండేషన్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మోహన్ సంస్మరణ సభను మృతుని నివాసంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, నేత్ర, దేహాదాతకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, జాతీయ కార్యదర్శి లింగముర్తి, ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్దీ కవిత, ఆనంతరాములు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య తదితరులు మాట్లాడారు. నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కల్పించారు. అపోహలు, మూఢనమ్మకాలు వీడి అందరూ ముందుకు రావాలని కోరారు. మృతుని భార్య ఏవీ రమణ, కూతురు, అల్లుడు డాక్టర్ వినిషా, అవినాష్, కూతురు అశ్విని దుఃఖంలో కూడా మోహన్ నేత్రాలను, పార్థివ దేహాన్ని దానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. మృతుడు మోహన్ ను స్మరించుకుంటూ వేదికపై కళాకారుల బృందం పాటలు పడుతుంటే.. కుటుంబ సభ్యులతోపాటు పలువురు కంటతడి పెట్టారు.

**తండ్రి స్ఫూర్తితో కూతురు దేహ దానంకు అంగీకారం**

- తండ్రి సంస్మరణ సభలో చిన్న కూతురు అశ్విని తండ్రిని స్ఫూర్తిగా తీసుకుంది. తన మరణానంతరం కూడా తన తండ్రిలాగే నేత్ర, అవయవ, శరీర దానం చేస్తానని అంగీకారాన్ని వేదికపై ప్రకటించింది. అశ్విని తీసుకున్న స్ఫూర్తదాయకమైన నిర్ణయాన్ని కుటుంబ సభ్యులతోపాటు బంధువులు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు అభినందించారు. ఈ కార్యక్రమములో పలు సంఘాల ప్రతినిధులు లెనిన్, వాసు, డప్పు శంకర్ తదితరలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



రుద్రంగి, డిసెంబర్ 29, (ప్రజాకలం ప్రతినిధి) ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయిన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ఇల్లు, ప్రైవేటు ఆస్తులపై, వీధి దీపాలపై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలని, మైనర్లకు మద్యం అమ్మకూడదుని, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

### నల్లగొండ సిపిఐ బహిరంగ సభను

## విజయవంతం చేయాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిరెడ్డి**



అనంతగిరి మండలం డిసెంబర్ 29 (ప్రజాకలం)

ఈ నెల 30న నల్లగొండలో జరగనున్న సీపీఐ బహిరంగ సభ విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిరెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజల నిత్యవసరాల ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని ధ్వంసం చేయడం కోసమే ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చిందన్నారు.సీపీఐ జమిలి ఎన్నిక బిల్లును వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు.భారత స్వాతంత్ర్యోద్యమం,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం,వేలాది ఎకరాల భూమి పేదలకు భూమి పంచడంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు.వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల స్ఫూర్తి తో ముందుకు సాగాలన్నారు.నిరుపేదలకు ఇళ్లు,రేషన కార్డులు,పింఛన్లు దక్కే వరకు పేదల పక్షాన నిలబడి వీరోచిత పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సీపీఐ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణారెడ్డి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్న కోదాడ అబ్కారీ పోలీసులు

**- ఆరుగురు పై కేసు నమోదు - నలుగురు మహిళలు ఇద్దరు పురుషులు**



కోదాడరూరల్ డిసెంబర్ 29 (ప్రజాకలం) మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డు వద్ద భువనేశ్వర్ నుండి హైదరాబాద్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తరలిస్తుండగా గంజాయి చాక్లెట్లు లను ఆబ్కారీ పోలీసులు పట్టుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఆప్కారి సీఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం భువనేశ్వర్ నుండి హైదరాబాదుకు ప్రైవేటు బస్సు తెలంగాణ ఆంధ్ర సరిహద్దు తనిఖీ కేంద్రం వద్దకు రాగానే తనిఖీ చేయగా గంజాయి కి సంబంధించిన 25 ప్యాకెట్లలో దాదాపు వెయ్యి చాక్లెట్ ఉన్నట్లు గుర్తించి ఆరుగురుపై కేస్ నమోదు చేయడం జరిగిందని నిందితులను ఆరుగురు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు నిందితులు అనిల్ కుమార్ రాజనీషి బాంకింగ్ చంద్రషి మామిత నాయక్ సంజీ భాని డివ్వారి జాన్ నాయక్ లుగా నిందితులలో ఇద్దరు పురుషులు నలుగురు మహిళలు ఉన్నట్లు తెలిపారు

## అయ్యప్ప స్వాములకు అన్న వితరణ

**- మాజీ సర్పంచి జిల్లెల్ల వెంకట్ రెడ్డి**



( నందిగామ డిసెంబర్ 29 ప్రజాకలం ప్రతినిధి) నందిగామ మండల కేంద్రంలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వెంకట్ రెడ్డి దంపతులు అన్న వితరణ నిర్వహించారు. ఇట్టి సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సవత్సరాలుగా అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ చేయడం నా పూర్వ జన్మ సుకృతం అని అన్నారు ఇలాంటి సత్ కార్యాలు చేయుట దైవ సంకల్పం ఉంటే ఎంతటి మహత్కార్యం మైన సిద్ధిస్తుందని అయ్యప్ప స్వామి దయవల్ల గ్రామాన్ని అయ్యప్ప స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచుటకు తన వంతు సహాయ సహారాలతో కృషి చేస్తానని తెలిపారు .అలాగే ఆలయ కమిటీ సభ్యులు అన్నివిధాల అయ్యప్ప కార్యదదీక్ష తో ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్న అధ్యక్షులు జిల్లెళ్ళ బల్ రెడ్డి మరియు కార్యవర్గ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆలయంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసిన వేంకట్ రెడ్డి గారిని ఆలయ కమిటీ అధ్యక్షులు జిల్లెల్ల బాల్ రెడ్డి పూలమాలతో ఘనంగా సత్కరించి వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జిల్లెళ్ల బాల్ రెడ్డి, చించేటి కృష్ణగౌడ్ , కొమ్ము వెంకటయ్య, బంట్రాప్ జంగయ్య గౌడ్, శ్రీరామ్ రెడ్డి, వడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు

## తక్షణమే చెల్లించాలి: తోట రామాంజనేయులు

**- కార్మికులకు కనీస వేతనాన్ని అందజేయాలి : నిమ్మటూరి రామకృష్ణ**




పాలేరు డిసెంబర్ (29 ప్రజా కలం న్యూస్) కూసుమంచి మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, కనీస వేతనాలను వెంటనే అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికులు వేలాది రూపాయలు కిరాణా దుకాణాల వద్ద కూరగాయలు, కోడిగుడ్ల, అప్పులు తీసుకువచ్చి పిల్లలకు వండి వడ్డించడం జరుగుతాఉన్నదని, ఈ విద్యా సంవత్సరం మొదలైన నాటి నుంచి ఇప్పటివరకు సక్రమంగా బిల్లులు చెల్లించలేదని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి కార్మికుల ఖాతాలో జమ చేయాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే వారికిచ్చే అరకొర వేతనాలను కూడా గత ఎనిమిది నెలలుగా పెండింగ్ ఉన్నాయని, వీటిని కూడా జనవరి 5వ తారీఖు లోపు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి గుండె పొంగు మల్లేశం, కార్మికులు కృష్ణకుమారి, నందిని, నాగమణి, శాంతమ్మ, నెల్లూరు కోటమ్మ, నరేష్, లక్ష్మీబాయమ్మ, షేకు కాసింబి, సుగుణ, వీరమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## 30న నల్గొండలో జరిగే బహిరంగ సభ ను
# జయప్రదం చేయండి

**- బోనకల్ మండలం సిపిఐ అగ్రనేతలు డి.రాజా సురవరం సుధాకర్ రెడ్డి కూనంనేని సాంబశివరావు**

**- సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



మధిర డిసెంబర్ 29( ప్రజా కలం న్యూస్) బోనకల్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నల్లగొండలో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద రావు మాట్లాడుతూ.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్ర బిందువైన ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదా నంలో ఉత్సవాల ప్రారంభ సభ జరగనుందని అన్నారు. ఈ సభకు ప్రధాన వక్తలుగా సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు హాజరై ప్రసంగించనున్నారని తెలిపారు.

## ఖమ్మం జిల్లా యాదవులకు రాష్ట్ర, జిల్లా రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**అఖిల భారత యాదవ మహాసభ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువక్తల డిమాండ్**



ఖమ్మం డిసెంబర్ 29(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం జిల్లా యాదవులకు రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత కల్పించాలని, గొర్రెల పెంపకం దారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని, ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, "జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్"జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం రామకృష్ణ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో అఖిలభారత యాదవ మహాసభ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వక్తలు ప్రసంగిస్తూ బిసి లలో అధిక జనాభా కలిగి, రాజకీయ చైతన్యం కలిగి ఉన్న యాదవులకు రాష్ట్రస్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని, వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రచారాలకు ఉపయోగించుకొని, యాదవులకు ఎన్నో వాగ్దానాలు చేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటు ఒక ఏడాది అయినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదని, మాట తప్పి, అవసరం తీరాక తెప్ప తగలేసినట్లుగా చేస్తే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని, హెచ్చరించారు. రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, జిల్లాలో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొర్రెల సంఘాలకు జారీ చేసిన జీవోలను అమలు చేయాలని, జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధా న్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్, దుబాకుల వెంకటేశ్వర్లు, గూదే భద్రయ్య, చేతుల నాగేశ్వరరావు బొల్లి కొమరయ్య మొరిమేకల కోటయ్య, బండారి ప్రభాకర్,పొదిలి సతీష్, తెల్లబోయిన రమణ, లింగరాజు, బారి విజయ్ కుమార్ , బమ్మిడి శ్రీనివాస్, సోమన బోయిన లింగయ్య,రాగం మల్లేష్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కోదాడ లో హైటెక్ వ్యభిచారం గుట్టు రట్టు

**- నిందితులను అడపులో కి తీసుకున్న కోదాడ పోలీసులు**

కోదాడ టౌన్ డిసెంబర్ 29 (ప్రజాకలం) కోదాడ టౌన్ లోని నయానగర్ మరియు శ్రీమన్నారాయణ కాలనీ నందు నివాస గృహాలలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని నమ్మదగిన సమాచారం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం సమయంలో కోదాడ టౌన్ పోలీసు అధికారులు మరియూ సిబ్బందితో వెళ్ళి తనిఖీ చేయగా నయానగర్ నందు ఇద్దరు మహిళా వ్యభిచార నిర్వాహకులు, ఒక విటుడు, అదే విధంగా శ్రీమన్నారాయన కాలనీ నందు ఇద్దరు మహిళా ఆర్గనైజర్ లు, ఒక విటుడు మొత్తం నలుగురు మహిళా ఆర్గనైజర్లు, ఇద్దరు విటులు అయిన కరిశ రమేశ్, సుల్తాన్ రాజు లను అదుపు లోకి తీసుకోనైనది. మొత్తం ఆరుగురు అనగా నలుగురు మహిళా ఆర్గనైజర్లు, ఇద్దరు విటులు మరియూ ముగ్గురు భాదిత మహిళలు ఉన్నట్టు నయానగర్ శ్రీమన్నారాయణ కాలనీ లను ఆధీనం లోకి తీసుకోనడమైనదని సి ఐ తెలిపారు ఈ ఆర్గనైజర్లు ఇళ్లు కిరాయికి తీసుకుని ఇతర ప్రాంతాల నుండి భాదిత మహిళలను ప్రలోభ పెట్టి వ్యభిచారం నిర్వహిస్తున్నారని వీరి వద్ద నుండి ఆరు మొబైల్ ఫోన్లు, రూ. పదిహేను నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆ ఆరుగురుపై పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని కోదాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాము తెలిపారు

### గోవిందాపురం గ్రామంలో
## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



మధిర డిసెంబర్ 29( ప్రజా కలం న్యూస్) మధిర నియోజకవర్గ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సహకారంతో ఏడు కోట్ల రూపాయలతో జరుగుతున్న బి టి రోడ్ల నిర్మాణంలో భాగంగా గ్రామంలో సిమెంట్ రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యు లు గౌరవనీయులు శ్రీ పైడిపల్లి కిషోర్ కుమార్ . శ్రీ పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోనే ఏ గ్రామానికి ఇవ్వనంత ప్రాధాన్యత గోవిందాపురం ఏ గ్రామానికి డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఇచ్చినారు అని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పథకాలను గోవిందాపురం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్ని వర్గాల పేద ప్రజలకు పథకాలు అందాలని కిషోర్ అన్నారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం నాగేశ్వరరావు కావూరి వెంకట్రావు వడ్డబోయిన నాగేశ్వరరావు ఇస్రం వినోద్ షేక్ ఫకీర్ సాహెబ్ భాగం రాకేష్ గుండపనేని రాజేంద్ర బాబు మేదరమెట్ల రమణయ్య ఇంకా అనేకమంది గ్రామస్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

### శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో
## మాస శివరాత్రి రుద్రాభిషేకం



యాదగిరిగుట్ట, డిసెంబర్ 29 (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రమైన రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం పరమశివుడికి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర మార్గశిర బ! త్రయోదశి మాసశివరాత్రి సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం భజన మందిరంలో రుద్రాభిషేకములు పంచామృతాభిషేకములు, ఫలరసాభిషేక ములు విశేష అభిషేకములు ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. భక్త మహా శయులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామి వారి అభిషేకములో పాల్గొన్నారు. తీర్ధ ప్రసాదములు తీసుకొని భోళాశంకరుని కృపకు పాత్రులయ్యారు. పూజ నిర్వహణ ప్రసాదం దాత ఉప్పల రమేష్ స్వప్న దంపతులు అందజేశారు. దంపతులుభక్తులు అధిక సంఖ్యలో అభిషేక పూజలో పాల్గొన్నారు. సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి ఆలయ అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు విజ్ఞప్తి..న్యూసెన్స్ చేసేవారికి పోలీస్ వారి హెచ్చరిక

**మధిర నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా**

**ప్రవర్తిస్తూశాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు**

**పోలీసు శాఖ తరుపున పౌరులందరికి ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు**

మధిర డిసెంబర్ 29( ప్రజా కలం న్యూస్)

న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా ఒకసారి పాత వార్తలను చూడండి అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిం దిగా కోరుచున్నాము. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే.వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది. కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలి. న్యూ ఇయర్ సందర్భంగా డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు అతివేగం ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అన్ని కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోబడును. 31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత



ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరుచున్నాము. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బందికలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది.

## ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

**- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



వలిగొండ డిసెంబర్ 29 ప్రజాకలం:ఆర్యవైశ్యులు విద్య,వైద్యం,వ్యాపార, రాజకీయ రంగాలలో రాణించినప్పుడే అభివృద్ధి సాధిస్తారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక దేవి శ్రీ గార్డెన్లో నిర్వహించిన మండల పట్టణ యువజన ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీల ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులు సంఘటితంగా ఉంటూ, సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన సూచించారు.సమాజంలో ఆర్యవైశ్యులు పేదలకు ఆర్థికంగా,సామాజికంగా సేవచేయటంలో ముందుంటారని, ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయంగా ముందుకు రావాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు.మండల ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందుండాలని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు.ఆదివారం మండల, పట్టణ,యువజన సంఘాల ప్రమాణ స్వీకారమహోత్సవంలో పాల్గొని మండల కమిటీ అధ్యక్షులుగా బెలిదె నాగేశ్వర్ ను,పట్టణ కమిటీ అధ్యక్షులుగా దోగిపర్తి సంతోష్ ను,యువజన కమిటీ అధ్యక్షునిగా రేగూరి అమరేందర్ తో పాటు వివిధ కమిటీల సభ్యులను పదవీ ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా రంగంలో,వ్యాపార రంగంలోనే కాకుండా ఉద్యోగ పరంగా రాజకీయ పరంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు.అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,జిల్లా మహిళా అధ్యక్షురాలు చీకటిమల్ల వీణ,జిల్లా ప్రధాన కార్యదర్శి బెజుగం సంతోష్ కుమార్,గౌరిశెట్టి అశోక్,బచ్చు శ్రీనివాస్,అబ్బిశెట్టి సంతోష్ కుమార్,గజ్జల అమరేందర్, గౌరిశెట్టి రంజిత్ కుమార్,గజ్జల శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, భాతరాజు,బాలనరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజపేట మండలం జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుని వివాహ దినోత్సవ వేడుకలు

**- శ్రీ స్వామివారి సేవలో ఉప్పల రమేష్ స్వప్న దంపతులు**

యాదగిరిగుట్ట, డిసెంబర్ 29( ప్రజా కలం ప్రతినిధి) రాజపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు, యాదగిరిగుట్ట శ్రీ వాసవి నిత్యాన సత్రం కార్యదర్శి, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ వివాహ దినోత్సవ వేడుకలను అదివారం ఘనంగా నిర్వహించారు. రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్, రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం వారు వేరువేరుగా వేడుకలు జరిపారు. రాజపేట జర్నలిస్ట్ కార్యాలయంలో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి వేడుకలు జరిపారు. వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఉప్పల రమేష్ స్వప్న దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాల అందజేశారు. సోషల్ మీడియా ద్వారా ఫోన్ ద్వారా, నేరుగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, వర్తక వ్యాపారులు, తోటి జర్నలిస్టులు, ఆర్యవైశ్య సంఘంవారు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## 2న ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాక

నాగిరెడ్డిపేట డిసెంబర్29ప్రజాకలం ఎస్సీ వర్గీకరణ అభిప్రాయ సేకరణ కోసం ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ జనవరి 02 న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు రానున్నట్లు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి పేట మండల గౌరవ అధ్యక్షులు కుంటోల్ల యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ పైన అనేక పోరాటాలు చేస్తున్నటువంటి సందర్భాన్ని గుర్తుచేస్తూ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఎస్సీ వర్గీకరణ పైన అధ్యయనం చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తున్న సందర్భంగా జనవరి మొదటి వారంలో ఉమ్మడి నిజామాబాదు జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా మాదిగ మాదిగ ఉప కులాలకు ఈ 30 ఏళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో జరిగినటువంటి అన్యాయాన్ని తెలియజేస్తూ వినతిపత్రం ఇవ్వడానికి జిల్లా ఉమ్మడి జిల్లా నుంచి ప్రతి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని మనభాద మన ఆవేదనను ఏకసభ్య కమిషన్ తెలిపే విధంగా ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల సభ్యులు వర్గీకరణ విషయమై తమ తమ అభిప్రాయాలను దరఖాస్తులను నిజామాబాద్ కలెక్టరేట్ లో ఆయనకు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారాలు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందు బాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఎస్సీ కులాలకు చెందిన ప్రజాప్రతినిధులు గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, వైద్యులు షెడ్యూల్ కుల సంఘాల నాయకులు ఇతర ఉద్యోగులు, ఎస్సీ కులానికి చెందిన అన్ని వర్గాల వారు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వినతి పత్రాలు అందజేయాలని కోరారు.



## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**అఖిల భారత గో సంరక్షణ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ బాలకృష్ణ గురు స్వామి**



భూదాన్ పోచంపల్లి :డిసెంబర్ 29,( ప్రజా కలం (ప్రతినిధి) గోరక్షణ భూ రక్షణ పర్యావరణ రక్షణ మరియు దేశ సంరక్షణ కోసము బాలకృష్ణ గురు స్వామి వారి బృందము కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు 14 రాష్ట్రాలు 4900 కిలోమీటర్లు 6 నెలలు పాదయాత్ర చేస్తూ గోవును జాతీయ ప్రాణంగా ప్రకటించాలని గోను సంరక్షించాలనిగ్రామ గ్రామాల ప్రజలలో తిరుగుతూ చైతన్యం తీసుకురావడానికి వారు చేస్తున్న గో మహా పాదయాత్ర బృందం గత నాలుగు రోజుల క్రితం చౌటుప్పల్ చేరుకుంది చౌటుప్పల్ పాదయాత్ర చేస్తున్న తరుణంలో బాలకృష్ణ గురుస్వామికి అస్వస్థకు గురయ్యారు ఆసుపత్రిలో వారిని పరామర్శించడం జరిగింది వారు పూర్తిగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆ గోమాతను మనమందరము కోరుకుందాం వారు కొన్ని రోజుల్లో తర్వాత మరి పాదయాత్ర చేస్తానని చెప్పారు ఎట్టి పరిస్థితుల్లో కొన్ని రోజులు లేట్ అయిన పాదయాత్ర పూర్తి చేస్తానని వారు అన్నారు. వారిని పరామర్శించిన వారు విశ్వ హిందూ పరిషత్ జిల్లా గోరక్ష బల్లదుర్వాసులు ,విశ్వహిందూ పరిషత్ మండల శాఖ అధ్యక్షులు కటకం తుకారం, విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి ఎలగందుల నరసింహ ,బడుగు మహేష్ ,తదితరులు పాల్గొన్నారు .

## ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయాలి

ఎల్లారెడ్డి డిసెంబర్ 29 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ విభాగాన్ని బలోపేతం చేయాలని వారికి సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని యువత కాంగ్రెస్ పార్టీలో చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్, నాయకులు ప్రకాష్ నాయక్, బన్సీలాల్, సుధాకర్, వెంకట్, రాజేంద్రప్రసాద్, సాయిలు, సర్దార్, రవి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా లక్ష కుంకుమార్చన



కూకట్ పల్లి, డిసెంబర్ 29, ప్రజా కలం ప్రతినిధి: హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని కనకదుర్గ దేవాలయంలో ఆలయ కమిటీ, కామాక్షి బ్రాహ్మణ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మార్గశిర బహుళ చతుర్దశి తిథిని పురస్కరించుకుని లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. నిజాంపేట, సమతానగర్, శ్రీనివాస్ నగర్ సహా పలు ప్రాంతాలకు చెందిన సుమారు 500 మంది సువాసినిలు ఈ కుంకుమార్చనలో పాల్గొన్నారు. దుర్గామాత అష్టోత్తర, సహస్రనామావళి నడుమ భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి మారేపల్లి, కల్యాణి, వెంకటరమణి, బాలపరమేశ్వరి, అచ్యుతకుమారి, జయశ్రీ, ఛాయాదేవి, దుర్గాభవాని, పార్వతి, అనిత, గౌరి, మణి, కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ఎల్లప్పుడూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుంది



కూకట్ పల్లి, డిసెంబర్ 29, ప్రజా కలం ప్రతినిధి:యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం కోసం, సామాజిక సేవలో ఎల్లప్పుడూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ముందుంటారని కొనియాడారు. ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ బండి రమేష్ ను శాలువాతో సన్మానించారు. చలివేంద్రం మెడికల్ క్యాంప్స్, ఉచిత పుస్తకాల పంపిణీ, గిఫ్ట్ ఆర్టికల్స్ ఫర్ డిసేబుల్డ్ చిల్డ్రన్, వృద్ధులకి ఆహారం పంపిణీ, బెడ్ షీట్స్ డిస్ట్రిబ్యూషన్ , అనాథ పిల్లలకు ఉచిత భోజనం మరియు పుస్తకాలు మందులు పండ్లు పంపిణీ వంటి చాలా కార్యక్రమాలు నిర్వహించాం అని ఉదయ్ గుర్తుచేశారు. ఇలాగే ముందు మరిన్ని కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు. సామాజిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొంటున్నారని బండి రమేష్ ఉదయ్ కిరణ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ సభ్యులు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర
# వేడుకలు జరుపుకోవాలి
### - జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశినాథ్

ప్రజాకలం డిసెంబర్ 29 : జహీరాబాద్ నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహలతో వినోదం విషాదంగా మారకుండా జరుపుకోవాలని జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశినాథ్ కోరారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమనిబంధనలు



పాటించి వేడుక లు జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ, బైకులను షేక్ డ్రైవింగ్ చేస్తూ, తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, డీజే లు పెట్టి డ్యాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ ధ్వంసం చేస్తే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు నష్టపరిహారం కట్టాల్సి ఉంటుందన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు, అసభ్య ఫొటో లు, అసభ్య ఆడియోలు పంపినా సహించేది లేదన్నారు. రాత్రి 12 గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కుటుంబ సమేతంగా ఇళ్లలోనే వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఒక్క రోజు ఆనందానికి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని కోరారు. వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.

## అయ్యప్ప పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

హైదరాబాద్,డిసెంబర్29, (ప్రజా కలం ప్రతినిధి) బాగ్ అంబర్పేట్ బిజెపి రాష్ట్ర యువమోర్చా నాయకులు ప్రవీణ్ కుమార్ నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి జాతీయ బిజెపి ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు,బిజెపి నాయకులు మాజీ మంత్రి కృష్ణ యాదవ్, స్థానిక బిజెపి నాయకులు రమేష్ యాదవ్,రాము యాదవ్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు శ్యామ్ రాజ్, జగన్,రోహిత్,రాజు గౌడ్, ముఖేష్ గౌడ్ తదితరులతో కలిసి హాజరైనట్లు మాజీ మంత్రి కృష్ణ యాదవ్ తెలిపారు.పడిపూజలో పాల్గొని స్థానిక నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అయ్యప్పస్వామిని కోరుకున్నట్లు తెలిపారు.



# అమిత్ షా రాజీనామా చేసేవరకు తీవ్ర ఉద్యమం

వెల్పూర్,( ప్రజా కలం ప్రతినిధి) డిసెంబర్ 29: ఇటీవల ప్రజాస్వామ్యానికి మందిరమైన రాజ్యసభ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమాన పర్చిన కేంద్రమంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని, తక్షణమే తన పదవికి రాజీనామా చెయ్యాలని అంబేద్కరైట్లు డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం (ఎ.వై.ఎస్) ఆధ్వర్యంలో జిల్లా నిజామాబాద్ వెల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామ భీంరావు విగ్రహం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఇందులో ఎ.వై.ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఇత్వార్ పేట్ లింగన్న ఉర్ఫ్ డి.ఎల్ మాలజీ మాట్లాడుతూ అమిత్ షా గారు తమ మనుసులో ఉన్న విషం కక్కారని, అంబేద్కర్ బావజాలన్ని వ్యతిరేకించే అర్.ఎస్.ఎస్ మాట తన నోట వచ్చిందని దుయ్యబట్టారు. రాబోయే రోజుల్లో ఈ విషపూరిత ఆలోచన విధానం అంతమైతదని, కేవలం దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీల విముక్తి సిద్ధాంతమైన పూలే అంబేద్కరిజమే అజేయమని లింగన్న ఎలుగెత్తి చాటారు. ఆరంభంలో



కార్యకర్తలందరు భారత "రాజ్యాంగ పీఠిక" ను సామూహికంగా చదివారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎ.వై.ఎస్ మండల అధ్యక్షులు అంగులి మాలజీ, జర్నలిస్ట్ సమ్రాట్ అశోక్, జర్నలిస్ట్ మామిడి రాజు, ప్రఖ్యాత విశ్వకవి కవిరాజా, పలిగిరి సుభాష్, చాకలి పెద్దోళ్ల రాజేశ్వర్, చింతలసంద లింగన్న చాకలి, గండ్లపేట సత్యనారాయణ, బత్తుల నడ్పీ గంగారాం, మూలనివాసి మాలజీ తదితర్లు పాల్గొన్నారు.

# భీంగల్ లో మాలల సన్నాహాక సమావేశం సక్సెస్
## అమిత్ షా రాజీనామా చేయాల్సిందే !



భీంగల్,(ప్రజా కలం ప్రతినిధి) డిసెంబర్ 29:

జిల్లా నిజామాబాద్ భీంగల్ మండల కేంద్రంలోని మాల సంక్షేమ భవనంలో మాల సామాజిక వర్గ విస్తృతస్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఇందులో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోచైర్మన్ అంగరి ప్రదీప్ పాల్గొని మాలల అస్తిత్వం ఆత్మగౌరవం ఐక్యత అభివృద్ధి కోసం మాల సమాజమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఐతే జనవరి 2న నిజామాబాద్ జిల్లాకు ఎస్సీ వర్గీకరణ అధ్యయనం కోసం ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ "షామిమ్ అక్తర్ కమిటీ"కి జిల్లాలోని అన్ని గ్రామాల మాల ప్రజలు వచ్చి రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వినతులు ఇవ్వాలని సూచించారు. అనంతరం రాబోయే రోజుల్లో మాల సామాజిక వర్గానికి వ్యతిరేకంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్న రాజకీయ పార్టీలపై పోరాటానికి మాలలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భీంగల్ పరిసర 20గ్రామాలలోని మాల యువతతో ఊరు మండల కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులంతా ముక్తకంఠంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తీరుపై మండిపడ్డారు. ఈ సమావేశంలో సమితి నాయకులు బట్టు అనిల్, బీమా రవీందర్, మేకల శ్రీనివాస్, డి.ఎస్ రవీందర్, గంట భాగేష్, చిత్తరి ఆనంద్, రామ్, డి.సురేష్, బట్టు సునీల్, మొండి దినేష్, బద్దం రంజిత్, కునా రమేష్, రాహుల్, డి.మురళి, బద్దం అవినాష్ లతోపాటు పలు గ్రామాల యువత పాల్గొని సక్సెస్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం
# రాజకీయ వృద్ధుల సహకారం
### - టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



కాటోన్మెంట్ : డిసెంబర్ 30: ప్రజా కలం ప్రతినిధి రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతానికి కురువృద్ధులైన సీనియర్ నేతలు తగిన సలహాలు,సూచనలు ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంటోన్మెంట్ నియోజిక వర్గంకు చెందిన కాంగ్రెస్ నేత,మాజీ ఎమ్మెల్సీ కనుకుల జనార్ధన్ రెడ్డిని కే జే ఆర్ గార్డెన్ లో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తి చేసుకున్న తరుణంలో కొద్ది మంది నేతలతో సమావేశం నిర్వహించి వారి మద్దతును కోరారు.కాంగ్రెస్ కు పూర్వవైభవాన్ని నిలబెట్టాల్సిన అవసరం,బాధ్యత మందరి పై ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సేవాదల్ జాతీయ సెక్రెటరీగా, మాజీ ఎమ్మెల్సీగా కనుకుల జనార్దన్ రెడ్డి (కేజీఆర్) సేవలు అందించారని ఈ సందర్భగా గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతానికి పెద్దలు రాజకీయ కురువృద్ధల సహకారంతప్పనిసరి అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఇది ఇలా ఉండగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడం, రాష్ట్రంలో అధికారంలోకి రావడం, పార్టీ కి పూర్వవైభం వచ్చిందని ఆయన పేర్కొన్నారు.తనవంటి సీనియర్ నేతలకు ఎంతో సంతోషాన్ని కలిగించ్చిందని వివరణ ఇచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరహాలోనే రేవంత్ రెడ్డి పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కనుకుల పద్మారెడ్డి, యోగేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనుకుల పద్మరెడ్డి, కనుకుల జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు శైలజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తి, మందకృష్ణ మాదిగ మార్గదర్శకంలో కార్మిక హక్కులను సాధించుకుంటాం
### ఎం ఎస్ పీ జాతీయ నాయకులు,ఎం జె ఎఫ్, మాదిగ ఆర్టీసీ కార్మికుల ఇంచార్జ్ ఇప్పారపు లక్ష్మణ్ మాదిగ

మల్కాజిగిరి,డిసెంబర్29, (ప్రజా కలం ప్రతినిధి) జిహెచ్ఎంసి కార్మి కుల సమస్యల పరిష్కరించడానికి ఎంఆర్ పి ఎస్ ముందుంటుందని ఎం ఎస్ పి జాతీయ నాయకులు నాయకులు,మాదిగ జర్నలిస్టు ఫోరమ్,మాదిగ ఆర్టీసీ కార్మికుల



జాతీయ ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు.బేబీ ఆరాధ్య మనోహర్ పుట్టినరోజు సందర్భంగా మట్టిపల్లి యాదమ్మ అమృత ధార ట్రస్ట్,సెవెన్ రా ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని మల్కాజిగిరి బాలా సరస్వతి నగర్ లో చేపట్టారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా లక్ష్మణ్ మాదిగ,వట్టిపల్లి యాదమ్మ అమృతధార ట్రస్ట్ చైర్మన్ బట్టిపల్లి రఘురాములు,వైస్ చైర్మన్ మనోహర్,హైకోర్టు న్యాయవాది నజీర్ హైమద్, సెవెన్ రా ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కరించడానికి ఎమ్మార్పీఎస్ ముందుంటుందని ఇలాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా పుట్టినరోజు సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా కార్మికులకు సహకారాన్ని అందించడం ఎంతో అభినందించదగ్గ విషయమని తెలిపారు.జిహెచ్ఎంసి కార్మికుల సేవలు సమాజంలో ఎంతో విలువైనయని ముఖ్యంగా మహానగరంలో మీరు చేసే సేవలు వెలకట్టలేని అన్నారు.రాష్ట్రం నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో త్వరలోనే వారి హక్కుల కోసం కార్యచరణ తీసుకొని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలతో ఉద్యమం చేస్తామని చెప్పారు. అంబేద్కర్ స్ఫూర్తితో కార్మికులకు న్యాయం జరిగే విధంగా ఎమ్మార్పీఎస్ దేశవ్యాప్తంగా ముందుకు వెళుతుందని వారి హక్కులను కచ్చితంగా సాధించుకుంటాం చెప్పారు. వర్గాల ప్రజల హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ముందుకు వెళ్లేది ఎమ్మార్పీఎస్ అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారు రామచెర్ల నర్సింగ్,శ్రీరామ్ ఉపేందర్,సీనియర్ జర్నలిస్టులు సంగమేశ్వర్, సుధాకర్,రమేష్,జ్యోతి కుమార్,నరేష్,శివ,ప్రశాంత్, వెంకటరమణ,నందకుమార్ , పెద్ద ఎత్తున జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మ్యాకల కనకయ్య



గజ్వేల్:29 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి ) తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ సీఎం కేసీఆర్ ను ఆదివారం మర్కూక్ మండల బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఎర్రవల్లి లోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ మండల రాజకీయాలపై మ్యాకల కనకయ్యను అడిగి తెలుసుకున్నారు. మండల రాజకీయాలు అంతా బాగున్నాయని మ్యాకల కనకయ్య మాజీ సీఎం కేసీఆర్ కు సూచించినట్లు చెప్పారు.

## మూడు మొబైల్ ఫోన్ల రికవరీ బాధితులకు అప్పగింత



ఎల్లారెడ్డి డిసెంబర్ 29 ప్రజా కలం ప్రతినిధి : సీఈఐఆర్ వెబ్ పోర్టల్ ను ఉపయోగించి ముగ్గురు బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి వారికి అందించినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన గుండెగారి సురేందర్ తన ఒప్పో %ూ17ఎ% మోడల్ మొబైల్ ఫోన్ను ఈ నెల ఆరవ తేదీన పోగొట్టుకున్నాడు. అనంతరం అతను ఏడవ తేదీన ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మొబైల్ ఫోన్ లొకేషన్ ను ట్రేస్ చేసి దానిని రికవరీ చేయడం జరిగిందన్నారు. అలాగే పట్టణానికి చెందిన దారం కృష్ణమూర్తి తన రియల్ మీ సి 33 అనే మోడల్ మొబైల్ ఫోన్ ఈనెల 23వ తేదీన పోగొట్టుకున్నాడు. అదే రోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇతడి మొబైల్ ను కూడా ఈ నెల 27న లొకేషన్ ట్రేస్ చేసి కనుగొన్నామన్నారు. అలాగే మరో వ్యక్తి మాలి అశోక్ తన ఒప్పో మొబైల్ ఫోన్ ను ఆగస్టు 12వ తేదీన ఎల్లారెడ్డి పట్టణంలో పోగొట్టుకున్నట్లు తెలిపారు. అతడు 13 వ తేదీన పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మొబైల్ ను ట్రేస్ చేసి ఈనెల 27న కనుగొన్నామన్నారు. అనంతరం వీరికి సమాచారం ఇచ్చి మొబైల్ ఫోన్లను ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో అందించినట్లు ఎస్సై తెలిపారు. తమ మొబైల్ ఫోన్లో రికవరీ చేసే అందించిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీకాంత్ ఉన్నారు.

# రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం
### - కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపి పార్టీయే
### - మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి,డిసెంబర్29, (ప్రజా కలం ప్రతినిధి) రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తామని తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని, నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.మల్కాజిగిరి సర్కిల్ నేరేడ్ మెట్ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి,బిఆర్ఎస్ యువ నాయకులు సాయి కిరణ్ రెడ్డి,అక్రమ్ సాయి, శ్యామ్,రమేష్,రాజు,ఆల్బర్ట్, రాజ్, మోహిత్,అజయ్, జాన్,జోషియా,సురేష్, ప్రమోద్,గ్రీజ,ఉమారాణి, ఆకాంక్ష, కళ,లక్ష్మి లతో పాటు పలువురు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఆదివారం నేరేడ్ మెట్ డివిజన్ లోని సరస్వతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సుమారు 250 మందికి పైగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు చేతుల మీదుగా బిజెపి కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే బిజెపి ఇతర పార్టీలకు భిన్నంగా ఉంటుందని,కాబట్టి సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని కొత్తగా చేరిన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కార్పొరేటర్ లు శ్రవణ్,సునీత శేఖర్ యాదవ్,బీజేపీ జిల్లా అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తుల అరెస్టు రిమాండ్

ఎల్లారెడ్డి డిసెంబర్ 29 ప్రజా కలం ప్రతినిధి : దొంగతనం కేసులో ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ఇద్దరిని ఆదివారం అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన మహమ్మద్ ఆవేద హుస్సేన్ ఈనెల 19వ తేదీన తన బంధువుల ఇంటికి హైదరాబాద్ వెళ్ళాడు. అయితే 20వ



తేదీన తన ఏటీఎం నుండి ఎవరో గుర్తుతెలియ మిత్రులు డబ్బులు డ్రా చేసినట్టు అతనికి మెసేజ్ వచ్చింది. అనంతరం ఎల్లారెడ్డి పట్టణానికి తిరిగి వచ్చిన అతనికి ఇంటిలో తాళం పగలగొట్టి బీరువా తలుపులు తెరిచి, వస్తువులు బట్టలు చిందర,వందరగా పడి ఉన్నాయి. బీరువాలోని నగదు ఏటీఎం కార్డు దొంగలించబడినవని గ్రహించిన అతను స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సదరు ఏటీఎం నుండి కొంత డబ్బును డ్రా చేసినట్లు గుర్తించారు. అతని ఫిర్యాదు ఆధారంగా విచారణ నిర్వహించిన పోలీసులు ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. వీరిలో ఒకరు గతంలో కొన్ని దొంగతనాలు, మర్డర్ కేసులలో నిందితుడుగా ఉన్న మెదక్ జిల్లాలోని తొగుట గ్రామానికి చెందిన మాచబోయిన మహేష్ కాగా, మరొకరు నాగిరెడ్డిపేట మండలంలోని లొంకలపల్లి గ్రామానికి చెందిన దుర్గయ్య గా నిర్ధారించారు. వీరిద్దరూ విచారణలో దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో వారిని ఎల్లారెడ్డి పట్టణంలోని కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచగా, రిమాండ్ విధించి జైలుకు తరలించాలని ఆదేశించారు.